TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 1 | సంచిక :136 | prajadivvs57@gmail. com | బుధవారం 25, మార్చి 2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 4 | వెల : 3/-



భారత్ విదేశాంగ విధానం....

## మోడీ వ్యక్తిగత విధానంగా మారింది

### ప్రధాని మోడీపై మండిపడ్డ విపక్ష నేత రాహుల్

పశ్చిమాసియా ఉద్రిక్తతలను గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటులో మాట్లాడుతూ పరిస్థితి కోవిడ్ తరహాలా ఉ ఒదంటూ పేర్కొనడంపై లోకసేభలో విపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపాయారా అని ప్రశ్నించారు. పార్లమెంటు వెలుపల మీడియాతో రాహుల్ మంగళవారం మాట్లాడారు. 'పార్లమెంటులో ఆయన నిన్న సందర్భోచితం కాని మాటలు మాట్లాడారు. కరోనా మహమ్మారితో ప్రస్తుత సందర్భాన్ని పోల్చారు. ఎల్పీజీ, పెట్రోల్ ధరల్లో ఇపడే పెరుగుదల మొదలైంది. ఇంతలోనే పరిస్థితిని కరోనా మహమ్మారి రోజులతో ఆయన పోలుస్తున్నారు. కరోనా విరుచుకుపడిన సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపోయినట్టున్నారు' అని రాహుల్ అన్నారు. దేశ విదేశాంగ విధానంపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, దేశ విదేశాంగ విధానం మోడీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిందని, అంతర్జాతీయంగా ఇదొక హాస్యాస్పద అంశంగా మారిందని అన్నారు. 'మోడీ రాజీపడితే మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్టే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ రాజీకొచ్చినట్టే ..మిగతా 2లో

# దక్షిణాదిపై మోడీ వివక్ష

### దక్షిణాది నాయకుడనే వెంకయ్య నాయుడును రాష్ట్రపతి చేయలేదా..!

దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు కుట్రలు

డీ లిమిటేషన్‌పై పోరాటానికి సిద్ధం కావాలి

తెలంగాణలో విలన్ పాలన వల్లే, నన్ను హీరోను చేసిన ప్రజలు

కేసీఆర్ కుటుంబంలో పదవుల కోసం అంతర్గత యుద్ధం

కుటుంబ పోరుతోనే బయటకు రాలేక పోతున్న కేసీఆర్

సీఎం రేవంత్ కీలక కామెంట్స్



కేసీఆర్ నాకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమే, వ్యక్తిగత శత్రువు కాదని సీఎం రేవంత్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత ఇంట్లోని వారసత్వ పోరు నడుస్తుందని ఆరోపించారు. ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా అటు బీఆర్ఎస్‌ను, ఇటు బీజేపీని ఓడించి రాబోయే పదేళ్ల కాలం తనదేనని రేవంత్ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో ఓ ప్రైవేట్ ఛానల్ సదస్సులో పాల్గొన్న ఆయన కేసీఆర్‌తో తనకు ఎటువంటి వ్యక్తిగత కక్షలు లేవని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చీఫ్ కేవలం రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని అన్నారు. కేసీఆర్ కుటుంబంలో పదవుల కోసం అంతర్గత యుద్ధం జరుగుతోందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. "కేసీఆర్ ఎదుర్కొంటున్నది రాజకీయ సమస్య కాదు, అది పూర్తిగా వారి కుటుంబ సమస్య. పదవుల కోసం కేటీఆర్, కూతురు పోటీ పడుతున్నారు. గతంలో హరీష్ రావు ముఖ్యమంత్రి అవుతారన్న చర్చ కూడా అందుకే వచ్చింది" అని విమర్శించారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కేటీఆర్ మాట్లాడితే, బడ్జెట్‌పై హరీష్ రావు మాట్లాడుతున్నారని.. వారి మధ్య సమన్వయం లేదని వేలెత్తి చూపారు. బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో ఉనికి కోల్పోతోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందని, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ..మిగతా 2లో

# ఏపీలో అంతర్జాతీయ ఫిలిం సిటీ

### సిఎం చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ

అమరావతి మార్చి 24 (నిఘా న్యూస్) అమరావతిలో త్వరలోనే ఏపీలో భారీ సినీ స్టూడియోలు లేదా అంతర్జాతీయ స్థాయి ఫిలిం సిటీ నిర్మాణంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది. మంగళవారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సంజయ్ దత్ బృందం నేరుగా వెలగపూడిలోని సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రిని కలిశారు. గత ఫిబ్రవరిలో ముంబై వేదికగా మంత్రి నారా లోకేశ్‌తో జరిగిన చర్చల కొనసాగింపుగానే ఈ పర్యటన సాగుతున్నట్లు ..మిగతా 2లో



2

బడ్జెట్ ప్రతులు చించి ...

# పారిపోయిన బిఆర్ఎస్

### అభివృద్ధిని జీర్ణించుకోలేని బిఆర్ఎస్

విద్యార్థులకు అల్పాహారం, కళాశాలలో మధ్యాహ్న భోజనం

బడ్జెట్‌పై చర్చకు సమాధానంలో భట్టి చురకలు



బడ్జెట్‌లో మేం ఏం తప చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా అని నిలదీశారు. కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందు లైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉ ద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నపడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని ..మిగతా 2లో

నాకు మంత్రి పదవి ఇస్తే....

# ప్రభుత్వానికి మంచి పేరు వస్తది

### మరోమారు మంత్రి పదవిపై పెదవి విప్పిన రాజగోపాల్



కాంగ్రెస్ హైకమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో హామీ ఇచ్చిందని ఆ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి గుర్తు చేశారు. తనకు పదవి ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రతిష్ట పెరుగుతుందని అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు గతంలో హామీనిచ్చిన అధిష్టానం ఇపుడు ఏం చేస్తుందో తెలియదన్నారు. నేను మంత్రి పదవి కోసం పాకులాడడం లేదు. ఏ పదవి లేకున్నా ..మిగతా 2లో

# అఫిడవిట్ ఇస్తే 'సాదాబైనామా' పరిష్కారం

### దరఖాస్తుదారులకు మేలు జరిగేలా జీ.ఓ. 76

శాసన మండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



2



తెలంగాణలో అక్రిడిటేషన్ కమిటీ

# సమావేశం

2

అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరు

ఏప్రిల్ మొదటివారంలో మరోసారి సమావేశం

జనసేన ఎమ్మెల్యేలు ఉన్నచోట...

# అవమానాలు తప్పడం లేదు

జనసేనానికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలు

పునర్విభజనపై వాస్తవిక దృక్పథంతో ముందుకు వెళ్దాం

గెలుపే లక్ష్యంగా స్థానిక పోరుకు సిద్ధమవ్వండి

పార్టీ నేతలకు జనసేనాని పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం



2

# అఫిడవిట్ ఇస్తే 'సాదాబైనామా' పరిష్కారం

## దరఖాస్తుదారులకు మేలు జరిగేలా జీ.ఓ. 76

## శాసన మండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్ మార్చి24 (నిఘా న్యూస్)

రాష్ట్రంలో 2020 నుంచి పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, ఆనాటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సాదబైనామాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించిందని, కానీ 2020 ఆర్.ఓ.ఆర్. చట్టంలో పరిష్కారం మార్గం చూపించలేదన్నారు. భూ భారతి చట్టంలో ఈ సమస్యకు పరిష్కారం చూపించడం జరిగిందని, అయితే కొనుగోలుదారు అమ్మకందారు ఇద్దరి నుంచి అఫిడవిట్ తీసుకోవాలన్న నిబంధనను



పొందుపరచడంవల్ల క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని నిర్ణయించామని, ఈ మేరకు జీ.ఓ. 76 ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 9 లక్షలకు పైగా దరఖాస్తును పెండింగ్ లో ఉన్నాయని, వీటన్నింటికీ పరిష్కారం లభించబోతుందని తెలిపారు.నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాలల్లో ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించామని, ఇందులో ప్రతీ సర్వే నెంబర్ కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ కేటాయించడం జరిగిందని అన్నారు. త్వరలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో ప్రతీ జిల్లలో 70 గ్రామాల్లో భూ సర్వే నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. దశల వారిగా భూ సర్వే నిర్వహించి భూధార్ ను ఇస్తామని, రాష్ట్రం లోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చేలిపారు. ధరణి పోర్టల్ లోని లోసగులను ఆసరాగా చేసుకొని కొంత మంది మీ-సేవ నిర్వాహకులతో కలిసి 3.99 కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, దీనిపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించామని తెలిపారు. తపచేసిన వారి నుంచి ఆ సొమ్మును రికవరీ చేస్తామని ప్రకటించారు. ఇందులో అధికారుల పాత్ర ఉంటే ఏ స్థాయిలో ఉన్నా కూడా ఉపేక్షించబోమని తెలిపారు. శాసన మండలిలో సభ్యులు తాతా మధుసుదన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఆనాడు ధరణి పోర్టల్ ను నాలుగు గోడల మధ్య ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా అర్ధరాత్రి తీసుకొచ్చారని, దీని వల్లే కొత్తగా భూ సమస్యలు పుట్టుకొచ్చాయని విమర్శించారు. ధరణి పోర్టల్ లో 40, 41 మాడ్యుల్స్ ఉంటే భూ భారతి పోర్టల్ లో 6 కు కుదించామని, ధరణి పోర్టల్ ను అర్ధరాత్రి ఒక్కరోజు మార్చేది కాదని, దశలవారీగా మార్పులు చేసుకుంటూ వస్తున్నామని, ఈ ఏప్రిల్ చివరి నాటికి పూర్తి స్థాయిలో భూ భారతి పోర్టల్ ను తెస్తామని తెలిపారు.



## మిస్ వరల్డ్ పోటీలతో... రాష్ట్రానికి ఎన్ని పెట్టుబడులు వచ్చాయి

### ప్రజల దృష్టి మరల్చేందుకే

### ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు : కేటీఆర్

ప్రజల దృష్టి మరల్చేందుకే ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేశారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఎవరికి అనుచిత లబ్ది చేకూర్చామని ఆరోపిస్తున్నారో వారి పేరే లేదని చెప్పారు. ఈ కేసులో న్యాయపోరాటం చేస్తామని.. న్యాయస్థానాలపై సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. రూ.200 కోట్లతో నిర్వహించిన మిస్‌వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఎన్ని పెట్టుబడులు వచ్చాయి అని ప్రశ్నించారు. ఎన్ని చేసినా ఆరు గ్యారంటీలు అమలు చేసేవరకు పోరాడతామన్నారు. 'ఈ కేసులో ఏమీ లేదని ఛార్జిషీట్‌లో ప్రభుత్వం మళ్లీ అంగీకరించింది. మేం కట్టింది రూ.45 కోట్లయితే.. రూ.500 కోట్లు, రూ.600 కోట్లు అని చెబుతున్నారు. విధానపరమైన లోపం ఉన్నట్లుందని ఛార్జిషీట్ ద్వారా తెలుస్తోంది. తప జరిగితే, బ్యాంకు ఖాతాలోని డబ్బును ఎందుకు రికవరీ చేయలేదు ఈ కేసులో ఏమీ లేదని నేను మొదట్నుంచీ చెబుతున్న విషయాన్ని ప్రభుత్వం ధ్రువీకరించింది. ఎలక్ట్రిక్ వాహనాల విషయంలో హైదరాబాద్‌ను ప్రపంచపటంలో పెట్టేందుకు చేసిన ప్రయత్నమే ఫార్ములా ఈ-కార్ రేస్' అని కేటీఆర్ పేర్కొన్నారు.



## తెలంగాణలో అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

### అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరు

### ఏప్రిల్ మొదటివారంలో మరోసారి సమావేశం

హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ బోర్డు రూమ్‌లో ఈ రోజు రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ప్రెస్ అకాడమీ, ఎస్ఎంఏసీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచారపౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, ఎస్ఎంఏసీ కో-చైర్‌పర్సన్ సీహెచ్ ప్రియాంకతో కలిసి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అక్రిడిటేషన్ కోసం జర్నలిస్టులు సమర్పించిన దరఖాస్తులను కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు. జర్నలిస్టుల నుంచి అందిన ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు కార్డు మంజూరులో ఎలాంటి లోపం ఉండదని స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని వచ్చే నెల మొదటివారంలో

నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. జిల్లాల వారీగా కలెక్టర్లు పంపే 'జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)' ప్రతిపాదనలను కూడా పరిశీలించి ఆవటరీదం తెలుపుతుందని వెల్లడించారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ పక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లను కోరారు. సమాచారపౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డి.ఎస్. జగన్ పాటు ఇతర కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

## దక్షిణాదిపై మోడీ వివక్ష

మొదటి పేజీ తరువాయి...

ఎన్నికల సమయంలో కేటీఆర్ బెట్టింగులు కట్టించారని, అయినా అక్కడ ఓటమి తప్పలేదని రేవంత్ ఆరోపించారు. నా లెక్క ఎప్పుడూ ఒకటే,ఒక దెబ్బకు రెండు పిట్టలు వచ్చే ఎన్నికల్లో అటు బీఆర్ఎస్‌ను, ఇటు బీజేపీని రెండింటినీ ఓడించి తీరుతాం అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న సంప్రదాయం ప్రకారం ప్రజలు తనకు 2024 నుంచి 2034 వరకు అవకాశం ఇస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం కేసీఆర్ కనీసం ప్రతిపక్ష పాత్రనైనా సరిగ్గా పోషించాలని హితవు పలికారు.

## నాకు మంత్రి పదవి ఇస్తే.... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుది

మొదటి పేజీ తరువాయి...

రాజగోపాల్ రెడ్డికి ప్రజల్లో తగిన గౌరవం ఉంటుందన్నారు. నాకు మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే నా లాంటి తెలంగాణ ఉద్యమకారుల సేవలు అవసరమన్నారు. తనకు రేవంత్ రెడ్డితో ఎలాంటి ఇబ్బంది లేదని.. నిన్న ముఖ్యమంత్రితో ప్రత్యేక భేటీ లేదు, ఎదురుపడితే పలకరించుకున్నామని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఇవాళ కేటీఆర్‌తో కూడా సాధారణంగా అన్ని విషయాలపై మాట్లాడానన్నారు.మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ అధిష్ఠానం గతంలో కూడా హామీ ఇచ్చిందని వ్యాఖ్యానించారు. హై కమాండ్ ఇపడు ఏం చేస్తుందో తెలియదని చెపకొచ్చారు. తాను మంత్రి పదవి కోసం పాకులాడటం లేదని పేర్కొన్నారు. ఏ పదవి లేకున్నా తనకి ప్రజల్లో తగిన గౌరవం ఉంటుందని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌కి, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే తన లాంటి తెలంగాణ ఉద్యమకారుల సేవలు అవసరమని తెలిపారు. తనకు సీఎం రేవంత్‌రెడ్డితో ఎలాంటి ఇబ్బంది లేదని క్లారిటీ ఇచ్చారు. నిన్న సీఎంతో ప్రత్యేకంగా ఏం భేటీ లేదని, ఎదురుపడితే పలకరించుకున్నామని చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌తో ఇవాళ కూడా సాధారణంగా అన్ని విషయాలపై మాట్లాడానని వివరించారు. 2018 ఎన్నికల్లో 88 సీట్లు వచ్చిన తర్వాత కూడా 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తీసుకోవడం తప్పని కేటీఆర్‌కు చెప్పానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## జనసేన ఎమ్మెల్యేలు ఉన్నచోట... అవమానాలు తప్పడం లేదు

### జనసేనానికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలు

### పునర్విభజనపై వాస్తవిక దృక్పథంతో ముందుకు వెళ్దాం

### గెలుపే లక్ష్యంగా స్థానిక పోరుకు సిద్ధమవ్వండి

### పార్టీ నేతలకు జనసేనాని పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం

నియోజకవర్గాల పునర్విభజన వల్ల అవకాశాలు మరింత పెరుగుతాయని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. విజయవాడలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో ఆయన సుమారు మూడు గంటలకు పైగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాట్లాడుతూ తెలుగుదేశం ఎమ్మెల్యేలు ఉన్నచోటలో జనసేనకు అవమానం తప్పడం లేదని ఫిర్యాదు చేశారు. కాగా సభ్యత్వ నవటరీదు, పార్టీ కమిటీలపై సమావేశంలో చర్చించారు. నియోజకవర్గాల్లో సమస్యలపై ఆరా తీశారు. కమిటీల ఏర్పాటు విషయంలో పిఠాపురం వటరీడల్‌ని మిగతా నియోజక వర్గాల్లోనూ అమలు చేయాలని సూచించారు. కూటమి పార్టీల సయోధ్య విషయంలో దిశానిర్దేశం చేశారు.పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమై పలు ముఖ్య అంశాలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితులు, తాజా రాజకీయ పరిణామాలపై సమగ్రంగా చర్చించి నేతలకు పవన్ దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంలో ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా, వాస్తవిక దృక్పథంతో ప్రజాప్రతినిధులు ముందుకు వెళ్లాలని పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. 2009లో చివరిసారిగా పునర్విభజన జరిగినపడు రాష్ట్రం, దేశంలో చోటు చేసుకున్న అంశాలను ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకోవా లన్నారు. నిబంధనలకు అనుగుణంగా, ప్రజాప్రయోజనమే పరమార్థంగా, సహేతుకంగా పునర్విభజన జరిగేలా జనసేన ప్రజా ప్రతినిధులు ముందుకు వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా జనసేన ప్రజాప్రతినిధులు అన్ని వర్గాలకు చేరువలో (రీచ్ అవుట్) ఉంటూ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో మంగళవారం విజయవాడలో సమావేశమయ్యారు.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నియోజక వర్గాల పునర్విభజన నిర్ణయం వల్ల రాష్ట్రంలో అసెంబ్లీతోపాటు పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి. ఇపడున్న నియోజకవర్గాలను 50 శాతం పెంచాలన్న కేంద్రం నిర్ణయం హర్షణీయం. కేంద్రం నిర్ణయంతో 88 అసెంబ్లీ సీట్లు, 12 వరకు పార్లమెంట్ సీట్లు కొత్తగా పెరుగుతాయి. అంటే కొత్తగా 100 మంది ప్రతినిధులను చట్ట సభలకు పంపించే అవకాశం వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకొని డీలిమిటేషన్ ఎక్కడా దుర్వినియోగం కాకుండా చూసే బాధ్యత మనపై ఉంది. డీలిమిటేషన్ పై జనసేన ఏ విధంగా ముందుకు వెళ్లాలి ఎటువంటి కార్యాచరణ అవలంబించాలి అనే అంశాలపై సూచనలు చేయడానికి శాసనసభ్యులతో కూడిన కమిటీ నియమించాలని పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారికి సూచిస్తున్నాను. ఈ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా డీలిమిటేషన్ పై పార్టీ కార్యాచరణ నిర్దేశిరచుకుందాం. కొద్ది నెలల్లో రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు రానున్నాయి. కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు పని చేయాలి. క్షేత్రస్థాయిలో కూటమి పార్టీలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఏ ఎన్నిక జరిగినా గెలుపే లక్ష్యంగా కష్టపడాలి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో అభిలషణీయమైన సంఖ్యలో గెలుపొందడం మన శ్రేణుల పోరాట పటిమకు నిదర్శనం. వచ్చే స్థానిక పోరులో గెలుపే లక్ష్యంగా సిద్ధంగా ఉండాలి. పార్టీ బలంగా ఉంటేనే ప్రజా ప్రతినిధులు బలంగా ఉంటారు. దానిని దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి ప్రజా ప్రతినిధులు ముందుండి పని చేయాలి. ఉద్యమి సభ్యత్వం ఎంత అధికంగా ఉంటే పార్టీ అంత బలంగా ఉంటుంది. వాటి పరిష్కారానికి కృషి చేయాలి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా నిధులు సమకూర్చాము. వాటి సద్వినియోగంపై అందరూ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. అవి క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరువ కావాలి. జల్ జీవన్ మిషన్ 2 .0 కి ఈ రోజు ఎం.ఓ.యూ. చేసుకున్నాము. జల్ జీవన్ నిధులతో ప్రతి ఇంటికీ తాగు నీరు ఇచ్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని ప్రకటించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 'సంఖ్యాపరంగా అసెంబ్లీలో జనసేన పార్టీ రెండో స్థానంలో ఉండటం మనందరికీ గర్వ కారణం. స్థానిక సంస్థల ఎన్నికలకు స్థానికంగానే వ్యూహరచన చేసు కోవాలని కోరారు. ప్రతి నెల 3 లేదా 4వ వారంలో పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల అందరితో సమావేశమవుతానని చెప్పారు. వచ్చే నెల తొలి వారంలో ప్రజాప్రతినిధులతో పాటు పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తామని, ఈ సమావేశంలో రాజకీయంగా పార్టీ శ్రేణులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి చర్చిస్తామని చెప్పారు.

## ప్రధాని మోడీకి ట్రంప్ ఫోన్


### పశ్చిమాసియా ఉద్రిక్తతల నివారణపై చర్చలు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం ఫోన్ చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న పరిస్థితులు, హోర్ముజ్ జలసంధి తెరిపించాల్సిన అవసరంపై ఇరువురు నేతలు చర్చించారు. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం ఎక్స్ లో వెల్లడించారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఇపడే ప్రధాని మోడీతో మాట్లాడారు. హోర్ముజ్ జలసంధిని తెరిపించాల్సిన అవసరంతో పాటు పశ్చిమాసియాలో పరిస్థితిపై ఉభయులూ చర్చించారు' అని సెర్గియో గోర్ ఆ ప్రకటనలో తెలిపారు. రాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై ఐదు రోజులపాటు దాడులు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ సోమవారం సంచలన ప్రకటన చేశారు. రెండ్రోజులుగా ఇరాన్‌తో జరుపుతున్న చర్చలు ఫలప్రదంగా సాగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అయితే అమెరికాతో చర్చలను ఇరాన్ కొట్టివేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రధాని మోడీకి ఫోన్ చేసి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోనులో సంభాషించినట్టు ప్రధానమంత్రి మోడీ ట్వీట్ చేశారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై తమ మధ్య ఉపయోగకరమైన చర్చ జరిగిందన్నారు. వీలైనంత త్వరలో ఉద్రికతలు తొలగేందుకు, శాంతి పునరుద్ధరణకు భారత్ మద్దతు ఉంటుందని తాను స్పష్టం చేసినట్టు పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి తెరవడం, రక్షణ కల్పించడం, అందరికీ అందుబాటులోకి తేవడం యావత్ ప్రపంచానికి అవసరమని పేర్కొన్నారు.

## ఏపీలో అంతర్జాతీయ ఫిలిం సిటీ

మొదటి పేజీ తరువాయి...

తెలుస్తోంది. సంజయ్ దత్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన ముగ్గురు కీలక ప్రముఖులు ఈ భేటీలో పాల్గొన్నారు. గౌరవ్ దూబే , కునాల్ పటేల్, అనుజ్ కుమార్ వీరిలో ఉన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఒక భారీ ఫిలిం సిటీ లేదా సినిమా హబ్ అవసరం ఎంతైనా ఉంది. గతంలో లోకేశ్‌తో జరిగిన భేటీలో సంజయ్ దత్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. ఈ ఫిలిం సిటీని అమరావతి పరిసరాల్లో లేదా విశాఖపట్నంలో ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. సినిమా షఉటింగ్‌ల కోసం ఏపీని ఒక గమ్యస్థానంగా మార్చడానికి ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, మౌలిక సదుపాయాలపై సీఎం చంద్రబాబు సంజయ్ దత్ బృందానికి వివరించినట్లు తెలుస్తోంది. ఏపీలో సినిమా ఇండస్ట్రీకి అవసరమైన లొకేషన్లు పుష్కలంగా ఉన్నాయి.




సంజయ్ దత్ వంటి అగ్ర నటులు ఇక్కడ స్టూడియోలు లేదా ఫిలిం సిటీలను నిర్మిస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. బాలీవుడ్, సౌత్ సినిమాల కలయికతో ఏపీ సినీ హబ్‌గా మారుతుందని ప్రబుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## బడ్జెట్ ప్రతులు చించి ... పారిపోయిన బిఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి...

చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి అంటూ భట్టి చురకలంటించారు. రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎపడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన అంటూ దుయ్యబట్టారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం అని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు, ఇపడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బ్జడెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న నాకు జరిగిన అవమానాలు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. ప్రజల సమస్యల కోసం మైక అడిగితే ఇవ్వని వారు, నేడు మేము ప్రతి అంశానికి సమాధానం ఇస్తామన్నా వినకుండా పారిపోతున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు. ఏదైనా కారణంతో ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదన్న ఉద్దేశంతో రూ. 1.20 కోట్ల ప్రమాద భీమా కల్పించామని, దీనివల్ల 7.50 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వివరించారు. గతంలో ఉద్యోగులను హౌస్ అరెస్టులు చేసి, భయం భయంగా బతికించిన బీఆర్ఎస్ నేతలకు ఈ సంక్షేమం ఇష్టం లేకే సభను వీడారని విమర్శించారు. పేద విద్యార్థులు ఖాళీ కడుపుతో బడికి రావద్దన్న ఆలోచనతో పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందించాలని నిర్ణయించామన్నారు. అంతేకాకుండా, ఇంటర్ విద్యార్థులకు కూడా మొట్ట మొదటిసారి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయబోతున్నామని, ఈ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షం బ్జడెట్ కాగితాలు చించి చెవిలో పెట్టుకుని వెళ్ళిపోయారని ఎద్దేవా చేశారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెబుతూ, ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు రూ. 14 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని, గత ప్రభుత్వంలాగా ఓట్ల కోసం ఔటర్ రింగ్ రోడ్డును కుదువబెట్టి డబ్బులు పంచే సంస్కృతి తమది కాదని హితవు పలికారు. సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటామని భరోసా ఇచ్చారు. మత, ప్రాంత భేదం లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల ప్రమాద భీమా కల్పించామని, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి పథకాల కోసం రూ. 50 వేల కోట్లు కేటాయించామని భట్టి విక్రమార్క వివరించారు. వ్యక్తులుగా తాము చిన్నవాళ్ళం కావచ్చు కానీ, తాము చేపట్టిన ప్రజాస్వామ్య ప్రక్రియను మన్నించి చర్చలో పాల్గొనాల్సింది పోయి, ఆడలేక మధ్యలో ఓడు' అన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు కోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## భారత్ విదేశాంగ విధానం.... మోడీ వ్యక్తిగత విధానంగా మారింది

మొదటి పేజీ తరువాయి...

కనిపిస్తోంది' అని వ్యాఖ్యానించారు. మధ్యఆసియాలో పరిణామాలపై ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న అఖిలపక్ష సమావేశంపై అడిగినపడు, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినా సరిదిద్దుకోలేని నిర్మాణాత్మక తప్పిదం జరిగిందని అన్నారు. అమెరికా ఏది చెబితే అది మోడీ చేస్తారని, రైతులు, దేశ ప్రయోజనాల కోసం పనిచేయరని విమర్శించారు. కేరళలో తనకు ప్రోగ్రాం ఉన్నందున అఖిల పక్ష సమావేశానికి హాజరు కాకపోవచ్చని చెప్పారు.

# పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి వినతిపత్రం

**మార్చి 24 భద్రాద్రి కొత్తగూడెం (వెలుగు నిఘా):** పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మంగళవారం వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో నెలకొన్న పలు ప్రాధాన్య సమస్యలను వివరించి, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ప్రధాన సమస్యలు, అభ్యర్ధనలు,తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి,కాలువల వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు,సిమెంట్ రహదారులు, వీధి దీపాల కొరత,పాత రహదారుల మరమ్మతులు ఢ కొత్త రహదారుల నిర్మాణం అవసరం,వ్యవసాయం ఢ భూముల సమస్యలు, పోడు భూముల సమస్యలను పరిష్కరించి, అర్హులైన రైతులకు భూములపై హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఆరోగ్య రంగంప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల మెరుగుదల,వైద్య సిబ్బంది ఢ పరికరాల కొరత నివారణ,విద్యా రంగంప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి,అదనపు తరగతి గదుల నిర్మాణంఅవసరమైన సదుపాయాల కల్పన,అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు,మణుగూరు అభివృద్ధి మణుగూరు మండలంలోని మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఈ వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మణుగూరు.



# మెరుగైన వైద్య సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్ హరిత





**ఆసిఫాబాద్, మార్చి 24(వెలుగు నిఘా).** వైద్యం కొరకు వచ్చేవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టరు, మందుల నిల్వల గదిని ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి వైద్యం కొరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సమయపాలన, అనుమతి, లేకుండా గైర్ హాజరు అయ్యే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి విద్యార్థుల హాజరు పట్టిక, మెను పట్టిక, సరుకుల నిల్వల గది,వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని మెను ప్రకారం పెట్టాలన్నారు. విద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన బోధనను అందించి, విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి సారించాలని విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో బోధించాలన్నారు. అంతకుముందు మండలంలోని బొంబాయి గూడా గ్రామంలో గల ఆదర్శ అంగన్వాడి కేంద్రాన్ని, ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అంగన్వాడి ఉపాధ్యాయురాలిని ఎంతమంది గర్భిణీ స్త్రీలు వున్నారు. వారిలో డెలివరీకి ఎంతమంది ఉన్నారు. వారికి క్రమం తప్పకుండా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఉపాధ్యాయురాలిని ఆదేశించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా శ్యాం, మామ్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎంపీ యు పి ఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు రిజిస్టరును పరిశీలించారు. విద్యార్థులు 100% పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మెను ప్రకారం అందించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో బోధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నీటిని పొదుపుగా వాడుకోవాలి

## ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టు కోవాలని జిల్లా కలెక్టర్ హరిత







**ఆసిఫాబాద్, మార్చి24(వెలుగు నిఘా ).** నీటిని ఇంకించి కరువును జయిస్తేనే మానవాలికి మనుగడ అని ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టు కోవాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళ వారం కాగజ్ నగర్ మండలంలోని జంబుగా గ్రామంలో రైతు నివేదికలో భూగర్భ జల శాఖ సమృద్ధి సొసైటీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రపంచ నీటి దినోత్సవం 2026 కార్యక్ర మానికి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో దేశాలు సముద్రపు ఉప్పు నీటిని శుద్ధి చేసుకుని వినియోగిస్తున్నారని కానీ మన దేశంలో బోర్లు, బావులు, చేతి పంపుల ద్వారా వచ్చేశుద్ధమైన నీటిని వినియోగిస్తున్నాం అని తెలిపారు. ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టుకొని సురక్షితమైన భూగర్భ నీటి మట్టాన్ని పెంచాలని వాగులపై చెక్ డ్యాములు, నీటి కుంటలు,బోర్ల సమీపంలో ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా వర్షపు నీరు భూమిలో ఇంకి నీటి మట్టం పెరుగుతుందని దీని ద్వారా సాగు నీటి, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఏటా సాధారణ వర్షపాతం కంటే ఎక్కువే నమోదవుతున్న, పుష్కలంగా నీరు పొదుపుగా వినియోగించుకోకపోవడం, ఇంకించే ప్రయత్నాలు చేయకపోవడం, భూగర్భ నీటిమట్టం పడిపోయి సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రజావాణిలో చాలా ధరఖాస్తులు చేతి పంపులు మంజూరు చేయాలని అర్జీలు వస్తుంటాయని తెలిపారు. భూగర్భ నీటిమట్టం పెర గాలంటే ప్రతి ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఒకప్పుడు ఇంట్లో అవసరా లకు మహిళలు చాలా దూరం నుండి నీటిని తీసుకు వచ్చేవారని, కానీ నేడు ప్రభుత్వం ఇంటింటికి శుద్ధ జలాన్ని అందిస్తుందని, వాటిని సక్రమంగా విని యోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా రైతును సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ నీటి వనరుల శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకట్, ఉద్యానవన శాఖ అధికారి నదిశీ, ఇ.ఇ మిషన్ భగీరథ, సిద్దిక్ ఫిషరీన్, ఏడి సాంబశివరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అఫీజ కు కలెక్టర్ ప్రశంస పత్రం అందజేత



**ముస్తాబాద్/ మార్చి 24 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఆపిజ కు ప్రపంచ టీబీ నివారణ దినోత్సవం పురస్కరించుకొని టీబి రహిత గ్రామాలుగా ప్రకటించిన వైద్యులకు జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ అఫీజ మాట్లాడుతూ ముస్తాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో మా వైద్య సిబ్బంది ఉత్తమ వైద్య సేవలు అందించి టీబి రహిత గ్రామాల ఏర్పాటుకు కృషి చేసిన వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

# వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..



**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 24** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ (వూా) వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, వార్డులు, గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు. పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోల్ వాహన సిబ్బందిని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు. నేరాల నివారణలో భాగంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పెంచాలని,కీలక ప్రదేశాల్లో మరిన్ని కెమెరాలు అమర్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, "ూతీతీఱజవ ూశ్రీఱజవ" కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్,ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ పాల్గొన్నారు.

# వేములవాడ అర్బన్: చీర్లవంచలో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కిరణ్మయి మధు

## - ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉచిత వైద్య సేవలు



**వేములవాడ ప్రజాదివాస్ మార్చి 24** ప్రభుత్వ 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కొలుగూరి కిరణ్మయి మధు వైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొలుగూరి కిరణ్మయి మధు మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని వారి ముంగిటకే చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండి రోగులకు పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా సాధారణ వ్యాధులతో పాటు, దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న వారికి తగిన సలహాలు, సూచనలు అందజేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. తమ గ్రామంలోనే స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య సేవలు అందించడం పట్ల ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీర్లవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో ఎస్సై వెంకటేశ్వర్లు...

**రూ. 15 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అధికారి...**


**జిల్లాలో గతంలో పనిచేసిన అధికారిపై ఏసీబీ పంజా**



**సిద్దిపేట / ప్రజాదివాస్ మార్చి 24** ఇసుక లారీని విడిచిపెట్టేందుకు లంచం డిమాండ్ చేసిన ఓ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఎస్సై వర్లుకొండ వెంకటేశ్వర్లు (గతంలో ముస్తాబాద్ ఎస్హెచ్ఓ) ఒక ఫిర్యాదుదారుడికి చెందిన ఇసుక లారీని విడుదల చేసేందుకు రూ. 20,000 లంచం డిమాండ్ చేశారు. చివరకు రూ. 15,000 కు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో, కానిస్టేబుల్ బి. సత్యనారాయణ ద్వారా గూగుల్ పే (+శీశీస్త్రశ్రీవ ్రాఖుఎ) రూపంలో ఈ నగదును స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిందితుడైన ఎస్సై వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్న అధికారులు, ఆయనను కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నారు. ఈ కేసుపై తదుపరి విచారణ కొనసాగుతోంది. అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని, ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వడగండ్ల వానతో రైతులకు తీవ్ర నష్టం

**ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న రైతులు**





**రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 24 ప్రజా దివాస్** వీర్నపల్లి మండలంలో మంగళవారం కురిసిన వడగండ్ల వర్షానికి వరి పంటలు ధ్వంసమై తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. అకాల వర్షం కురవడంతో తాము వేసిన పంటలు ధ్వంసమై తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. ఆరుగాలం పండించిన పంట ఒక్కసారిగా అకాల వర్షానికి వరి ధాన్యం మొత్తం నేలపాలు కావడంతో ఏమి చేయలేని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు.

# మోడల్ స్కూల్ కేజీవిపి పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



**ముస్తాబాద్/ మార్చి 24 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ మోడల్ స్కూల్ ను జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి మోడల్ స్కూల్ నామాపురం మరియు ముస్తాబాదు కేజీబీవీ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది జిల్లా విద్యాధికారి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది వారి వెంట మండల విద్యాధికారి నిమ్మరాజి రెడ్డి ప్రిన్సిపాల్ కొండల్ రెడ్డి, అధ్యాపకులు లలిత ,ఆశా జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు

# రంగస్థల కళలకు జీవం పోస్తున్న చందుర్తి కళాకారులు: యెల్ల పోశెట్టి అభినందన

**- చందుర్తిలో తెల్లవార్లూ అలరించిన బ్రహ్మంగారి చరిత్ర నాటకం**








**చందుర్తి/ ప్రజా దివాస్ మార్చి 24** చందుర్తి మండల కేంద్రంలో సాధు సజ్జన భజన మండలి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర ఆధ్యాత్మిక నాటకాన్ని ఘనంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని చందుర్తి సర్పంచ్ పులి సత్తయ్య, మాజీ సింగల్ విండో చైర్మన్ తిప్పర్తి శ్రీనివాస్, గ్రామ పెద్దలు కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (ఽఖఫీ) కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ.. గత ఎన్నో ఏళ్లుగా ఈ ఆధ్యాత్మిక నాటకాన్ని ప్రదర్శించడం ఎంతో ముదావహమని, రంగస్థల కళలకు జీవం పోస్తున్న చందుర్తి కళాకారుల కృషి అభినందనీయమని కొనియాడారు. చందుర్తితో పాటు చుట్టుపక్కల మండలాల నుండి ప్రజలు తరలివచ్చి నాటకాన్ని తిలకించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షుడు వారాల దేవయ్య మాట్లాడుతూ.. పగలు పొలాల్లో కష్టపడే రైతులు, కూలీలు రాత్రివేళ ఇంత గొప్ప కళాఖండాన్ని ప్రదర్శించడం గొప్ప విషయమని అభినందించారు. అనంతరం రాష్ట్ర జానపద కళా సంస్థల ఉత్తర తెలంగాణ విభాగం అధ్యక్షుడు బొడ్డు రాములు మాట్లాడుతూ.. కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహించాలని కోరారు. మంగళవారం ఉదయం 6 గంటల వరకు కొనసాగిన ఈ నాటకంలో మర్రి మల్లేశం (భూదేవి), మర్రి సందీప్ (ఇంద్రుడు), రాజూరి జనార్ధన్ (బ్రహ్మంగారు), మర్రి భూమేష్ (బ్రహ్మ), చిందం వెంకటి (శంకరుడు), తిప్పరి భూమేష్ (లక్ష్మి) ప్రధాన పాత్రలు పోషించగా, మరో 35 మంది కళాకారులు వివిధ పాత్రల్లో మెప్పించారు. ఈ కార్యక్రమంలో మెడిశెట్టి రాజు, దేవుడు మల్లేశం, మర్రి లక్ష్మయ్య, మర్రి లక్ష్మన్, గ్రామ పంచాయతీ సభ్యులు పొన్నాల శ్రీనివాస్, చిలుక భూమేష్, దారం రామచంద్రం, బాసెట్టి భాస్కర్, ఉలిగే ప్రసాద్, మర్రి భూమేష్, పులి నారాయణ, బోల్ల కొమురయ్య, వెన్నమల్ల వెంకటేష్, బొజ్జ కనకయ్య, నాటక మండలి నిర్వాహకులు మర్రి మల్లేశం, అన్నారం శ్రీనివాస్, దర్శనాల శంకరయ్య, కాసర్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు దొంగరి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- **అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి**
- **సమన్వయంతో విజయవంతం చేయాలి**
- **కలెక్టర్ గరిమ అగ్రవాల్**
- **ఐడీఓసీలో మహనీయుల జయంతి వేడుకల సన్నాహక సమావేశం**



**సిరిసిల్ల, మార్చి -24 ప్రజా దివాస్** మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వచ్చేనెల (ఏప్రిల్) 5 వ తేదీన బాబు జగ్జీవన్ రామ్,ఏప్రిల్ 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించ నుండగా, ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో సన్నాహక సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్ భారత దేశ నిర్మాణంలో అందించిన విశేష సేవలను స్మరించుకునేందుకు ఏటా వారి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మహనీయులు అందరి వారని పేర్కొన్నారు. ఆయా మహనీయుల జయంతి సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఉన్న వారి విగ్రహాల వద్ద పారిశుధ్య పనులు ప్రతి రోజూ చేయించాలని సూచించారు. వేడుకలకు ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జయంతి వేడుకలకు ఘనమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని సూచించారు. సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని, జిల్లా వైద్యాధికారి వైద్యులు, సిబ్బందితో శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అన్ని రెసిడెన్షియల్, హాస్టల్ లలో గీజర్ సదుపాయం కల్పించామని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, సౌకర్యాల పరిశీలనకు అన్ని రెసిడెన్షియల్, హాస్టల్స్, స్కూళ్లకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని పేర్కొన్నారు. అనంతరం వివిధ సంఘాల ప్రతినిధులు పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, జిల్లా వైద్యాధికారి రజిత, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# రైతులు పామ్ ఆయిల్ తోటలను సాగుచేసి ఆర్థికంగా ఎదగాలి

**పర్సన్ ఇంచార్జి మహమ్మద్ షఫీయొద్దిన్**

**ఎల్లారెడ్డిపేట సహకార సంఘం మహాజనసభ**



**ఎల్లారెడ్డిపేట మార్చి 24 ప్రజా దివాస్** రైతులు పామ్ ఆయిల్ తోటలను సాగుచేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇంచార్జి మహమ్మద్ షఫీయొద్దిన్ అన్నారు, ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమావేశ మందిరంలో మహాసభ ఫసియుద్దీన్ అధ్యక్షతన మంగళవారం జరిగింది, ఈ సందర్భంగా పసియుద్దీన్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా నిర్మేట లో ఆయిల్ ఫ్యాక్టరీ ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రారంభించారని అందుబాటులో ఫ్యాక్టరీ ఉన్నందున ఈ ప్రాంత రైతులు పంట మార్పిడి చేసుకుని పామ్ ఆయిల్ తోటలను పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు 2025 2026 సంవత్సర వార్షిక నివేదికను తేదీ 16 9 2025 నుండి, తేదీ 08 -03 -2026 వరకు జరుపబడిన ఆదాయ వ్యయాల పట్టిక 2026 27 సంవత్సరమునకు అంచనా బడ్జెట్ ను సభలో సభ్యులకు చదివి వినిపించారు , పంట రుణములు ట్రాక్టర్లు గొర్రెలు పాడి పశువులు కర్షక మిత్ర రుణములు స్వల్పకాలిక రుణాల కింద 12 కోట్ల 90 లక్షల 33 వేల 990 రూపాయలు, దీర్ఘకాలిక రుణాలు 13 కోట్ల 31,75,891 రూపాయలు రైతులకు అందించడం జరిగిందన్నారు, 33 మంది వాయిదా మీరిన దీర్ఘకాలిక అప్పులు 39 లక్షల 55,441 రూపాయలు వసూలు చేయాలని సిబ్బందిని మహాసభ లో సభ్యులు కోరారు, యూరియా తోపాటు 20,20,28 డిఏపి రైతులకు సకాలంలో అందజేయాలని సభ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సర్పంచుల ఫోరం మండలం అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య నాయకులు , మహాసభలో ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి డైరెక్టర్ మెండే శ్రీనివాస్ యాదవ్ బండారి బాల్ రెడ్డి రైతులు నంది కిషన్, మద్దుల శ్రీపాల్ రెడ్డి, లక్ష్మణ్ పాత తులసి ఎరుపుల హనుమయ్య మేగి నర్సయ్య, దీటీ నర్సయ్య ,అంజిరెడ్డి, శంకర్ , బురుక శ్రీనివాస్ ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు ,